News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :50 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## దేవుడు ఏదో కారణం వల్లే నన్ను ఇంకా బతికించాడు

- తమవారిని లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరిక
- మహమ్మద్ యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదని విమర్శ
- అధిక వడ్డీకి రుణాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడిపి వచ్చారని విమర్శ

వివరాలు 2లో..



## ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉంది... అది ఎప్పుడైనా రావొచ్చు

- ఆ మహమ్మారి ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేమన్న టెడ్రోస్
- కరోనా సృష్టించిన విలయం అందరం చూశామని వెల్లడి
- పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు మరో మహమ్మారి ఎదురు చూడదని వ్యాఖ్య

వివరాలు 2లో..






# ఫేక్.. డిలీట్!

### కంచ గచ్చిబౌలిపై ఏఐ ఫొటోలు, వీడియోలు

బీఆర్ఎస్ నేతలు మన్నె క్రిశాంక్, దిలీప్ కొణతంపై కేసులు

**హైకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం**

అప్రమత్తమైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ట్విట్టర్ హ్యాండిల్ నుంచి ఏఐ ఫొటోలు డిలీట్

స్పందించిన బాలీవుడ్ నటీమణి దియా మీర్జా

ఫేక్ ఫొటోలు కాదంటూ ఎక్స్ వేదికగా క్లారిటీ

**అలెర్టవుతున్న సోషల్ మీడియా వారియర్స్**

బీఆర్ఎస్ హ్యాండిల్ నుంచి కూడా ఆ ఫొటోలు మాయం

02

### ట్రెండింగ్ హ్యాష్ ట్యాగ్స్ #

సోషల్ మీడియాలో #SaveHCU, #SaveHCUBioDiversity, #HCU, #SaveKanchaGachibowli హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్ అయ్యాయి. ఈ హ్యాష్ ట్యాగ్స్ తో ఏఐ జనరేటెడ్ ఫొటోలు, వీడియోలు షేర్ చేసినట్టు సైబర్ క్రైం అధికారులు గుర్తించారు.



విద్యార్థులు ఏఐ పోస్టులు పెడ్తే..

## మాకేం సంబంధం?

400 ఎకరాల వెనుక బీజేపీ ఎంపీ ఉన్నడు

రెండు, మూడ్రోజుల్లో భారీ స్కాం బయటపెడ్త

ఢిల్లీలోనే రెండు జాతీయ పార్టీల జుట్టు

రేవంత్‌వి నెగెటివ్ పాలసీలు, పాలిటిక్స్

చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్

# ఉరే సరి..

## దిల్ సుఖ్ నగర్ పేలుళ్ల కేసులో హైకోర్టు తీర్పు

- నిందితులు ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేసిన కోర్టు
- ఎన్ఐఏ తీర్పును సమర్థించిన హైకోర్టు
- 2013లో దిల్ సుఖ్ నగర్ లో జంట పేలుళ్లు.. 18 మంది మృతి



హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ లో పేలుళ్లకు పాల్పడిన నిందితులకు ఉరిశిక్షే సరైందని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు మంగళవారం తుది తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించింది. పేలుళ్లకు పాల్పడి అమాయకుల ప్రాణాలు తీసిన నిందితులు అక్తర్, జియా ఉర్ రహమాన్, యాసిన్ భత్కల్, తహసీన్ అక్తర్, అజాజ్ షేక్ లకు ఉరిశిక్ష విధించింది.

**బాంబు పేలుళ్లలో 18 మంది మృతి**

2013 ఫిబ్రవరి 21న దిల్?సుఖ్?నగర్ బస్టాండ్ సమీపంలో కొద్ది నిమిషాల వ్యవధిలోనే రెండు పేలుళ్లు జరిగాయి. మొదట బస్టాండ్ ఎదురుగా ఒక బాంబ్ పేలగా.. అక్కడికి 150 మీటర్ల దూరంలో మరో

వివరాలు 2లో..

## మన్యంలో కేరళ తరహా పర్యాటకాభివృద్ధి

- ఉమ్మడి సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం
- రచ్చబండలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



'అరకు అంటేనే అందమైన ప్రదేశాలకు పుట్టినిల్లు. వాటి అందాలను పరిరక్షించేలా పర్యాటకాభివృద్ధి ఉండాలి. ఇక్కడ కొన్నిచోట్ల నియంత్రణ లేని కాంక్రీట్ నిర్మాణాలతో ప్రకృతి రమణీయత దెబ్బతింటోంది. కేరళలో పర్యాటకం ప్రత్యేకం. విదేశాల నుంచి ఎక్కువ మంది అక్కడ గ్రామ దేవతల ఉత్సవాలకు వస్తుంటారు. అలాంటి సాంస్కృతిక పర్యాటకం మన ప్రాంతంలోనూ అభివృద్ధి చెందేలా కృషి చేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం డుంబ్రిగుడ మండలంలోని కురిడి

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి చైర్మన్‌గా జలహారతి కార్పొరేషన్

- ఉపాధ్యక్షుడిగా జలవనరులశాఖ మంత్రి
- వరద జలాల సద్వినియోగం కోసమే ఏర్పాటు
- రూ.5 కోట్ల పెట్టుబడి వాటా
- ప్రభుత్వ ఉత్తర్వులు



ముఖ్యమంత్రి చైర్మన్‌గా, జలవనరుల శాఖ మంత్రి ఉపాధ్యక్షునిగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటయింది. వరద జలాల సద్వినియోగానికి దీన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంటర్‌ప్రైజస్‌గా పేర్కొన్నారు. పోలవరం– బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులు చేపట్టేందుకు దీన్ని ప్రత్యేక వాహక నౌక (ఎస్‌పీవీ)గా ఏర్పాటు చేశారు. ఈ మేరకు జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్పొరేషన్‌కు ఎండీ లేదా సీఈవోగా జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ ముఖ్య కార్యదర్శి/ కార్యదర్శి/ ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఏపీలో ఒకప్పటి బీహార్ కంటే దారుణమైన పరిస్థితులు.. రెడ్ బుక్ పాలన నడుస్తోంది..



సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో పర్యటించిన వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. లింగమయ్య హత్య రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోందని.. రాష్ట్రంలో ఒకప్పటి బీహార్ కంటే దారుణమైన పరిస్థితులు ఉన్నాయని.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని అన్నారు జగన్. 50 చోట్ల ఎంపీపీ ఎన్నికలు జరిగితే.. 39 చోట్ల వైసీపీ గెలిచిందని.. టీడీపీకి బలం లేకున్నా

వివరాలు 2లో..

## త్వరలో జరగబోయే సమావేశానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలుసుకునే ప్లాన్ చేస్తున్నారు



వివరాలు 2లో..

- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది రేవంత్ రెడ్డేనని విమర్శ
- ఎంపీలతో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించారన్న కేంద్ర సహాయ మంత్రి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కోసం కేటీఆర్ పోటీలో నిలపలేదని విమర్శ

## ఆరోపణలు నిరూపిస్తే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంట్లో గులాంగిరీ చేస్తాను



- 2 వేల ఎకరాలను కబ్జా చేశానని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం
- కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్
- తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కడియం

వివరాలు 2లో..


## ఏఐతో కాదు... అనుముల ఇంటెలిజెన్స్‌తోనే ప్రమాదం

- రాష్ట్రంలో అనుముల ఇంటెలిజెన్స్ విధ్వంసం సృష్టిస్తోందన్న కవిత
- కాంగ్రెస్ నేతల్లా మేం ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమన్న కవిత
- ఢిల్లీలో దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఆ ఊళ్ళో బాంబులు పెట్టాం.. ఎవరూ రావొద్దు.. మావోయిస్టుల సంచలన లేఖ..



అక్కడ బాంబులు పెట్టాం ఎవరూ రావొద్దు.. ఇలాంటి హెచ్చరికలు సినిమాల్లోనో లేదంటే.. ఏ టెర్రరిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లోనో వినబడుతుంటాయి. తెలంగాణలోని ములుగు జిల్లాకు ఇలాంటి వార్నింగ్ ఇచ్చారు మావోయిస్టులు. ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం కర్రీగుట్ట చుట్టూ బాంబులు పెట్టమంటూ మంగళవారం ( ఏప్రిల్ 8 ) సంచలన లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. మావోయిస్టుల లేఖతో ములుగు జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి..

వివరాలు 2లో..

# కంచ గచ్చిబౌలి భూములపై ఏఐ ఫొటోలు, వీడియోలు డిలీట్

హైదరాబాద్: కంచ గచ్చి భూముల వివాదం సరికొత్త మలుపు తిరిగింది. ప్రతిపాదిత భూమిలో జింకలు, నెమళ్లు ఉన్నట్టు ఓ ఫోటో సోషల్ మీడియాలో బాగా సర్క్యులేట్ అయ్యింది. ఈ ఫొటోను సాక్షాత్తు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి జీ జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి షేర్ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మూగ జీవాలను కాపాడాలని పోస్టులు పెట్టారు.అంతటితో ఆగకుండా ట్విట్టర్, ఇన్ స్టా, ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఫొటోలు షేర్ అయ్యాయి. ఈ వీడియోలు, ఫొటోలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి, ప్రధాని నరేంద్ర మోదీకి ట్యాగ్ చేశారు. హెచ్?సీయూ భూములు కాపాడాలని సినిమా తారలు కూడా పోస్టులు పెట్టారు. అందరూ దాదాపుగా అదే ఫొటోనూ వాడారు. కొన్ని పత్రికలు కూడా ఆ ఫొటోను పతాక శీర్షికన ప్రచురించాయి. సీన్ కట్ చేస్తే అది ఫేక్ ఫొటో..! దానిని ఏఐ క్రియేట్ చేసింది.బుల్డోజర్లు, పక్కనే ఎగురుతున్న నెమ్మళ్లు.. సమీపంలో ఉన్న జింకలు అంతా ఏఐ క్రియేషనే. దీనిని సీరియస్?గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫొటోలను షేర్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగానికి చెందిన మన్నె క్రిశాంక్, దిలీప్ కొణతంకు నోటీసులు జారీ చేసింది. ఎవరెవరు ఈ ఫొటోలను షేర్ చేశారు.. ఎవరు క్రియేట్ చేశారనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదే సమయంలో ఫేక్ వీడియోల వ్యాప్తికి పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం హైకోర్టులో కేసు వేసింది. దీంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తన ట్విట్టర్ హ్యాండిల్ లో షేర్ చేసిన ఈ ఫొటోలను డిలీట్ చేయడం విశేషం.

**అలర్ట్.. డిలీట్**

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించడంతో నాయకులు, సోషల్ మీడియా వారియర్లు అలర్ట్ అయ్యారు. సాక్షాత్తూ కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తాను ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్టు చేసిన ఏఐ క్రియేటెడ్ ఫొటోను డిలీట్ చేశారు. అలాగే రాష్ట్ర మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి కూడా ఆ ఫొటోలను డిలీట్ చేశారు. బీఆర్ఎస్ ట్విట్టర్ హ్యాండిల్ లోనూ ఈ ఫొటోలు మాయమవడం గమనార్హం. ఓ జింక కళేబరం పడి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది.

ఆ ఫొటో కూడా నకిలీదని సైబర్ క్రైం అధికారుల విచారణలో తేలింది. అందులో జింక కాళ్లు కట్టేసి ఉన్నాయని, అది ఎక్కడో వేటాడిన జింక అని పేర్కొన్నారు. దానికి, కంచ గచ్చిబౌలి భూములకూ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ పొటోనూ బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ పోస్టు చేశారు. అదే ఫొటోను పొరపాటున పోస్ట్ చేశానని, క్షమించాలంటూ జర్నలిస్ట్ సుమిత్ ఝా 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌ను కూడా సైబర్ క్రైం అధికారులు విడుదల చేశారు.

**హెచ్‌సీయూ భూమిలోకి ఏనుగులు!!**

సోషల్ మీడియా హ్యాండిల్స్ లో హెచ్సీ యూ భూముల్లో ఏకంగా ఏనుగులే ఉన్నట్టు కొన్ని వీడియోలు సర్క్యులేట్ అయ్యాయి. ఉమంగ్ జైన్ పేరుతో ఉన్న ట్విట్టర్ హ్యాండిల్ లో ఏకంగా తీవ్రంగా గాయపడ్డ ఏనుగు ఫొటోనే పోస్టు చేయడం విశేషం. అడ్వొకేట్ జానీ వర్మ పేరుతో ఉన్న హ్యాండిల్ లో ఏకంగా ఓ ఏనుగుల గుంపే వెళ్తున్న వీడియో పోస్ట్ అయ్యింది.

**ఫేక్ కాదు.. నిజమైనవే: దియా మీర్జా**

ఇదే కేసులో సినీనటి దియామీర్జా, యూట్యూబర్ ధ్రువ్ రాఠీ ఏఐ జనరేటెడ్ ఫొటోలను షేర్ చేసినట్టు సీఎంవో చెబుతోంది. వారిపైనా చర్యలు తీసుకోవాలని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో కోరింది. బాలీవుడ్ నటీమణి దియా మీర్జా నటీమణి ఈ వివాదంపై స్పందించారు. తాను ఎలాంటి నకిలీ వీడియోలు, ఫొటోలు షేర్ చేయలేదని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఉరే సరి..దిల్ సుఖ్ నగర్ పేలుళ్ల కేసులో హైకోర్టు తీర్పు

- మొదటి పేజి తరువాయి

బ్లాస్ట్ సంభవించింది. ఉగ్రవాదులు టిఫిన్ బాక్సులో బాంబు పెట్టి ఈ దాడికి పాల్పడ్డారు. దీంతో 18 మంది మరణించగా, మరో 130 మంది గాయపడ్డారు. ఈ కేసును దర్యాప్తు చేసిన నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ).. ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన యాసిన్ భత్కల్ ను ప్రధాన నిందితుడిగా తేల్చింది.

మరో ఐదుగురు ఉగ్రవాదులకు ఈ పేలుళ్లతో సంబంధం ఉందని నిర్ధారించి వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టింది. సుదీర్ఘ విచారణ తర్వాత నిందితులు ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ తీర్పుపై నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా మంగళవారం హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు.

# ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా జలహారతి కార్పొరేషన్

- మొదటి పేజి తరువాయి

నియమించిన ఇతర అధికారి ఉంటారు. డైరెక్టర్లుగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఉంటారు. ఒక్కోటి రూ.10 విలువైనవి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేరున 49,99,993 షేర్లు, ఏడుగురు డైరక్టర్ల పేరున ఒక్కో షేరు మూలధన పెట్టుబడిగా పెట్టారు. పోలవరం - బనకచర్ల అనుసంధానమే ప్రధానంగా.. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్టు నుంచి శ్రీశైలం కుడి కాలువపై ఉన్న బనకచర్ల కాంప్లెక్సుకు తరలించాలనేది ప్రణాళిక. హైడ్రాలజీ అధ్యయనం ప్రకారం ఏటా గోదావరి నుంచి వరద జలాలు 90 నుంచి 120 రోజులపాటు సముద్రంలో కలిసిపోతున్నాయి. బొల్లాపల్లి వద్ద బ్యాలెన్సింగ్ జలాశయం ఏర్పాటు చేసి, ఈ వరద జలాలను అందులో నిల్వ చేసి రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు మళ్లించేలా పథకాన్ని రూపొందించారు. రాయలసీమలోని సింహభాగం పెన్నా పరీవాహకంలో ఉంది. వర్షాధారితమైన ఆ ప్రాంతానికి గోదావరి వరద జలాలు తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. రాష్ట్రంలో 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టు, 9.14 లక్షల హెక్టార్ల స్థిరీకరణకు ఈ అనుసంధానం ఉపకరిస్తుంది. ఎస్పీవీ ఏర్పాటుతో ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కార్పొరేషన్ ద్వారా సొంతంగా సమీకరించుకునే అవకాశం ఉంటుంది.

# ఏఐతో కాదు... అనుముల ఇంటెలిజెన్స్‌తోనే ప్రమాదం

- మొదటి పేజి తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ప్రమాదమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్ (ఏఐ)తోనే ప్రమాదమని బీఆర్ఎస్ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం కవిత మంగళ వారం ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని ఎద్దేవా చేశారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. వారు పక్కకు తప్పుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో కులగణన జరిగిందని, ఆ వివరాలు కూడా బహిర్గతం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల్లా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధిక దీక్ష చేస్తామని ఆమె అన్నారు. బిల్లులను ఆమోదించి నాలుగు వారాలవుతోందని, ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటో చెప్పాలని కవిత నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఆ పనిచేయలేదని విమర్శించారు. బీజేపీతో రేవంత్ రెడ్డికి స్నేహం ఉందని, అందుకే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లడం లేదని ఆరోపించారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ దీక్షలో తెలుగులో మాట్లాడారని, కానీ అక్కడ దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# దేవుడు ఏదో కారణం వల్లే నన్ను ఇంకా బతికించాడు

వుడు తనను ఏదో ఒక కారణం చేత ఇంకా బతికించాడని, త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తానని ఆ దేశ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా అన్నారు. ఆమె సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అవామీ లీగ్ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నవారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని ఆమె హెచ్చరించారు. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో ఉండాలని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌పై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయనకు ప్రజలంటే ఏమాత్రం ప్రేమ లేదని అన్నారు. అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడిపారని ఆరోపించారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేకపోయామని తెలిపారు. అతడికి బంగ్లాదేశ్ ఎంతో చేసిందని అన్నారు. యూనస్ వల్ల దేశానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు.

ఆయన సారథ్యంలో బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారిందని విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. మీడియాకు చెందిన వ్యక్తులను కూడా లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైందని ఆమె ఆక్రోశించారు. నా ద్వారా బంగ్లా ప్రజలకు మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకున్నాడేమోనని, అందుకే తనను రక్షిస్తున్నాడని అన్నారు.

# మన్యంలో కేరళ తరహా పర్యాటకాభివృద్ధి

- మొదటి పేజి తరువాయి

గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జీఓ నం.3 అమలు జరిగేలా చూడాలని కోరారు. పవన్ మాట్లాడుతూ పనిచేయాలని తపన ఉన్నవారికి సరైన ఉపాధి చూపించాలన్నది కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. 10 సెంట్ల భూమి ఉంటే చాలు మూడేళ్లపాటు ఉపాధి హామీ ద్వారా ఆదాయం వచ్చే మార్గం చూపిస్తామన్నారు. గ్రామాలకు చెందిన ఖాళీ భూముల్లో ఉమ్మడి సేంద్రియ సేద్యం చేస్తే, వాటిని మార్కెటింగ్ చేయించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.

**మీ ఇళ్లనే అద్దెలకు ఇవ్వవచ్చు..**

'ఏజెన్సీలో సినిమా, టీవీ సీరియల్స్ షూటింగ్‌లకు వచ్చేవారికి విడిది కోసం మీ ఇళ్లనే అద్దెలకు ఇవ్వొచ్చు. హోమ్ స్టే విధానంలో రెండు గదులను శుభ్రం చేసుకుని పెట్టుకుంటే వారు మీ ఇళ్లలోనే గడపడానికి ఇష్టపడతారు. దీనివల్ల ఆదాయం వస్తుంది, మీ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. కురిడి గ్రామాన్నే ఇందుకు సిద్ధం చేయాలి' అని పిలుపునిచ్చారు. ఈ గ్రామంలో చాలా ఇళ్ల ముందర ఖాళీ స్థలాలు కనిపిస్తున్నాయి. వాటిలో పండ్లు, పూల మొక్కలు సాగు చేయాలని సూచించారు.

**వాలంటీర్లను వంచించింది వైకాపాయే**

కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, తమకు ఉపాధి చూపించాలని ఓ మహిళా వాలంటీరు కోరారు. పవన్ స్పందిస్తూ.. 'వాలంటీర్లను కొనసాగించడానికి అధికారికంగా ఒక్క పత్రం కూడా గత ప్రభుత్వం చూపలేదు. మీ జీతాలను ఏ హెడ్ ద్వారా ఇచ్చారో కూడా సమాచారం లేదు. క్యాబినెట్‌లో మీ గురించి నేను, ఐటీ మంత్రి నారా లోకేశ్ చర్చించాం. ఎలాంటి ఉత్తర్వులు, అధికారిక నియామకాలు లేవని గుర్తించాం. వాలంటీర్ అనే పేరుతో ప్రభుత్వ ఉద్యోగమని మభ్యపెట్టి, చిత్రమైన ఎకౌంటింగ్‌తో యువతను నిలువునా మోసగించారు. వాలంటీర్లను ఆదుకోవడానికి సరైనదారి వెతుకుతాం' అని పేర్కొన్నారు.

**సొంత నిధుల నుంచి 'కురిడి'కి రూ.5 లక్షలు**

'కురిడి గ్రామం నా ప్రస్థానానికి దారి చూపిన ఊరు. 2018 పోరాటయాత్రలో తిరిగిన ఈ గ్రామాన్ని గుర్తుపెట్టుకుని వచ్చాను. ఈ గ్రామాభివృద్ధికి సొంతంగా రూ.5 లక్షలు సాయం అందిస్తున్నాను. ఇతర సమస్యలను ప్రాధాన్య క్రమంలో తీరుస్తాం' అని పవన్ హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలో భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయనకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు.

**ఎకో టూరిజంతో గిరిజన యువతకు ఉపాధి**

అరకులోయ, న్యూస్‌టుడే: ఎకో టూరిజం ప్రాజెక్టులను ఏర్పాటు చేసి, గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచించారు. పర్యాటక ప్రాంతం అరకులోయ సమీపంలోని సుంకరమెట్టలో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో కాఫీ తోటల నడుమ నిర్మించిన చెక్కల వంతెనను మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. దానిపై ఏర్పాటు చేసిన ట్రీడెక్స్, పక్షి గూడు ఆకారంలో ఫొటోలు దిగేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బర్డ్ నెస్ట్‌లను పరిశీలించారు. చెక్కల వంతెనకు పర్యాటకుల నుంచి మంచి స్పందన వస్తోందని అధికారులు చెప్పగా.. ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రమోషన్, ఎకోటూరిజం కరపత్రాలను ఆవిష్కరించారు.

## ఆ ఊళ్ళో బాంబులు పెట్టాం.. ఎవరూ రావొద్దు.. మావోయిస్టుల సంచలన లేఖ..

- మొదటి పేజి తరువాయి

ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం కర్రీగుట్ట చుట్టూ బాంబులు అమర్చామని.. కర్రీగుట్ట పరిసరాలకు ఎవరూ రావద్దని.. లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. వాజేడు - వెంకటాపురం ఏరియా కమిటీ శాంత పేరుతో లేఖ విడుదల చేశారు మావోయిస్టులు. ఆపరేషన్ కగార్ దాడి నుంచి రక్షణ కోసమే కర్రీగుట్టపై బాంబులు అమర్చామని లేఖలో పేర్కొన్నారు మావోయిస్టులు. వేట కోసం, షికారు కోసం కర్రీగుట్ట దగ్గరకు వచ్చి ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరించారు.మావోయిస్టుల రక్షణ కోసం అమర్చిన బాంబులు తొక్కి అమాయక ప్రజలు చనిపోతున్నారని .. మరికొంతమంది గాయపడుతున్నారని.. పోలీసులు ప్రజలకు డబ్బులు ఇస్తూ.. మాయమాటలు చెప్పి ఇన్ఫార్మర్లుగా మార్చుకుంటున్నారని అన్నారు. పోలీసుల మాయమాటలు వలలో పడి కర్రీగుట్ట పైకి ప్రజలు ఎవరు రావద్దని లేఖలో పేర్కొన్నారు మావోయిస్టులు.

## ఆరోపణలు నిరూపిస్తే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంట్లో గులాంగిరీ చేస్తాను

- మొదటి పేజి తరువాయి

తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో పాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ టి. రాజయ్య ఇంట్లో గులాంగిరీ చేస్తానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దేవునూరు గుట్టలను తాను ఆక్రమిస్తున్నానంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆరోపణలను తోసిపుచ్చారు.

తన ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఆయన అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తాను 2 వేల ఎకరాలను కబ్జా చేశానని చెబుతున్నారని మండిపడ్డారు. బినామీలకు భూములను అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నానని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని కడియం శ్రీహరి వాపోయారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నాపై చేసిన ఆరోపణలు తప్పయితే బీఆర్ఎస్ నేతలు నాకు గులాంగిరీ చేస్తారా? అని ప్రశ్నించారు.

## పవన్ కల్యాణ్ కు ఫోన్ చేసి ధైర్యం చెప్పిన ప్రధాని మోదీ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ అగ్నిప్రమాదంలో గాయపడ్డ సంగతి తెలిసిందే. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి.

మార్క్ శంకర్ గాయపడ్డ విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ... పవన్ కల్యాణ్ కు ఫోన్ చేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలుసుకుని... చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని పవన్ కు చెప్పారు. సింగపూర్ లో ఎలాంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

## త్వరలో జరగబోయే సమావేశానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలుసుకునే ప్లాన్ చేస్తున్నారు

డీలిమిటేషన్ పై హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలుసుకు నేందుకు పథకం రచించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శిం చారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా రక్షించేది రేవంత్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చెన్నైలో జరిగిన సమావేశానికి వీరిద్దరు హాజరయ్యారని గుర్తు చేశారు. త్వరలో మరోసారి సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. వీరిద్దరు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటు వేయించారని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇద్దరు కలిసి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదని అన్నారు. వరుస ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్ర చేస్తున్నారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు.

## ఏపీలో ఒకప్పటి బీహార్ కంటే దారుణమైన పరిస్థితులు.. రెడ్ బుక్ పాలన నడుస్తోంది..

- మొదటి పేజి తరువాయి

గెలవాలని చూసి 7 చోట్ల వాయిదా వేయించాలని చూశారని అన్నారు.

చంద్రబాబు ప్రలోభాలు పెట్టి, భయపెట్టే ప్రయత్నం చేశారని.. 8 మంది ఎంపీటీసీలతో ఎస్ఐ సుధాకర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొడుక్కి ఫోన్ చేయించారని అన్నారు.వీడియా కాల్లో భాగ్యమ్మ అనే ఎంపీటీసీని బెదిరించారని.. పెనుకొండలో వైసీపీ ఎంపీటీసీలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారని.. వాళ్ళను తీసుకెళ్ళినందుకే ప్రకాష్ రెడ్డి, ఉషశ్రీలపై కేసు పెట్టారని అన్నారు. ఎన్నికల్లో గెలవకపోవడంతో భయం క్రియేట్ చేయాలని చూశారని అన్నారు జగన్. లింగమయ్య హత్య ఘటనలో 20మంది అటాక్ చేస్తే, ఇద్దరి మీద మాత్రమే కేసు పెట్టారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బంధువులు, ఎమ్మెల్యే కొడుకు మీద ఎందుకు కేసులు పెట్టలేదని అన్నారు. ఎంపీటీసీలను ప్రలోభపెట్టిన రామగిరి ఎస్ఐపై కేసు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు జగన్. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర వేయించారని.. టీడీపీ వారినే సాక్షులుగా ఇందులో చేర్చారని అన్నారు జగన్.

## ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉంది... అది ఎప్పుడైనా రావొచ్చు

ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ హెచ్చరించారు. మరో మహమ్మారి అనివార్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే అది ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేమని తెలిపారు.డబ్ల్యూహెచ్ఓ పాండెమిక్ అగ్రిమెంట్‌పై జెనీవాలో నిర్వహించిన 13వ పునఃప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరోనా వల్ల ప్రపంచం ఎదుర్కొన్న పర్యవసనాలను గుర్తు చేశారు. పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు మరో మహమ్మారి ఆగదని, అది ఎప్పుడైనా సంభవించవచ్చని హెచ్చరించారు.అందుకు ఇరవై ఏళ్లు పట్టవచ్చు లేదా రేపే సంభవించవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ మరో మహమ్మారికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కరోనా సృష్టించిన విలయాన్ని మనమందరం చూశామని, ఈ మహమ్మారి కారణంగా అధికారికంగా 70 లక్షల మంది చనిపోయారని చెప్పినప్పటికీ, ఆ సంఖ్య 2 కోట్లు దాటి ఉంటుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆర్థిక నష్టాన్ని చవిచూసిందని ఆయన పేర్కొన్నారు.

## వడియారం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఏ.ఎం .ఓ సుదర్శణా మూర్తి



ఏప్రిల్ 08 ( సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ వడియారం ప్రాథమిక పాఠశాలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శణామూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఎఫ్.ఎల్.ఎన్ బేస్ లైన్ టెస్ట్ మరియు ఎండ్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించారు. తరగతి గదిలోని విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. చదవడంలోనూ, రాయడంలోనూ చతుర్విధ ప్రక్రియలను విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టి సంతృప్తి చెందడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఉపాధ్యాయులు వసంత, సంతోషిమాత మరియు అమరేశ్వరి పాల్గొన్నారు.


## మాజీ మంత్రి హరీష్ రావుకి ఘన స్వాగతం పలికిన. మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 8.మోత్కూరు కి వెళ్తూ వలిగొండ లో ఆగిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి.. సన్నబియ్యం భోజనం చేసి..

● ఏన్కూరు కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి ,ఏన్కూరు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి మంగళవారం సందర్శించారు. వంటశాలను పరిశీలించి.. మెనూ పాటిస్తున్నారా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యం తో వండిన భోజనాన్ని విద్యార్థినులతో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో సన్న బియ్యం సరఫరా చేస్తోందని.. కాస్మోటిక్ చార్జీలు పెంచిందని.. బాగా చదువుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి, కానుగుల రాధకృష్ణ, మేడా ధర్మారావు, నల్లమల శివ, వాసిరెడ్డి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయండి.

● బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్ ఆధ్వర్యంలో పాంప్లెట్ ఆవిష్కరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 08,చుంచుపల్లి మండల కేంద్రం లోని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కార్యాలయం లో.మంగళవారం బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమల శంకర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని కరపత్రం రిలీజ్ చేయడమైనది. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యల పై జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డు. జర్నలిస్టుల కు హెల్త్ కార్డు మంజూరు చేయాలని. లేని పక్షంలో రాష్ట్ర మహాసభల్లో తీర్మానించి. ఉద్యమాల కు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేల్ల శంకర్, కొత్తగూడెం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ జక్కులు పాల్గొన మీడియా అకాడమీ జిల్లా అధ్యక్షులు దాసరి సాంబశివరావు బీసీ సంఘం నాయకులు ఆముదాల బాలకృష్ణ. బీసీ సంఘం నాయకులు. జక్కుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 08,ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ దార ప్రసాద్, మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యంతో అందకర జీవితం..

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,మారుతున్న కాలానికి అనుగుణంగ ఆరోగ్య సమస్యల పై అవగాహనతో మెలుగుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన మరియు ఆనందభరితమైన జీవితాన్ని సాగించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. సోమవారం స్థానిక బాబు క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ లో “ప్రపంచ ఆరోగ్య దినోత్సవ” సందర్భంగ జరిగిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యం.. అని ఆరోగ్యానికి మించిన సంపద లేదని అన్నారు. ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే ఖచ్చితంగా మన జీవనశైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత నీరు త్రాగడం ద్వారా శారీరక పనితీరు సక్రమంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారని అన్నారు. ఒత్తిడిని అధిగమించాలంటే దైనందిన జీవితంలో యోగా తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం బాబు క్యాంపు లో ఉన్న భవిత సెంటర్ ను సందర్శించారు అక్కడ పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు లక్కినేని సత్య నారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, డిప్యూటీ డి ఈ ఎం ఓ ఫయాజుద్దీన్, పాఠశాల హెడ్మాస్టర్ నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్ రావు, సునందిని తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ లో జరిగే జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలను విజయవంతం చేయండి.



జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,హైదరాబాద్ రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తేదీల లో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి ఎంపిక పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీస్టైల్ జిమ్, అంబేద్కర్ సెంటర్ నందు రేపు నిర్వహించడం జరుగుతుంది.కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పవర్ లిఫ్టింగ్ క్రీడా కారులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్, పురుషులు, మరియు మహిళలకు, అన్ని కేటగిరీలలో పోటీలు నిర్వహించబడును.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుడు వయస్సు ధ్రువీకరణ కొరకు , ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రావలెను. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు ఎడారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసికంగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి






-భద్రాచలం ఎం ఈ ఓ టి.రమ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టులో భాగంగా ట్విన్నింగ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం మండలంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ భద్రాచలం పాఠశాలలోని విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ భద్రాచలమునకు తీసుకొని వెళ్లడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రమ మరియు ఉపాధ్యాయ బృందం జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ ను, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు .అనంతరం విద్యార్థులు అందరూ ఆఫీస్ రూము, ఆఫీసు సిబ్బంది రూము, గ్రంథాలయము, డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, మరియు కంప్యూటర్ ల్యాబ్ ను తిలకించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం జగదీష్ కాలనీ పాఠశాల విద్యార్థులకు వారి పాఠశాలలో జరిగే కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం జరిగిన సమావేశం లో ప్రధానోపాధ్యాయురాలు టి. రమ మాట్లాడుతూ ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాం చిన్న పాఠశాల విద్యార్థుల కు ఉన్నత పాఠశాలలో వివిధ అంశాల పట్ల అవగాహన కలిగించడం, మౌలిక వసతుల ఏర్పాటును పరిశీలించడం అనేక అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఇందుకు ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు. విద్యార్థులు సమాజాన్ని గమనించినప్పుడు మానసికంగా ఎదగడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని వారి సాధనకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పలికిన ఘనస్వాగతానికి ముందుగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి బోధన మరియు బోధ నేతర అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా వారి జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించే విధంగా ఎదగాలని కోరినారు. ఈ ప్రోగ్రాం జగదీష్ కాలనీ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్కటి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు టి రమ చేతుల మీదుగా బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల నృత్యాలు విద్యార్థులని ఉపాధ్యాయుల ను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ భద్రాచలం ఉపాధ్యాయ బృందం, జగదీష్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఇరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్సజెండర్స్ కు ఉచిత బియ్యం ను పంపిణి చేసిన న్యాయమూర్తి జి. భానుమతి.

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయ మూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచితంగా బియ్యం ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సెక్యూరిఎన్జీవో రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## పాల్వంచ వికలాంగుల కాలనీలో అన్నదానం ప్రారంభించిన కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగుల కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.
అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీ రామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్ లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, సిపిఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజానికి-అంగన్వాడీ కృషి.

- బాలల అభివృద్ధికి బలమైన అడుగు.
- గర్భిణీ మహిళలు తల్లులకు పోషణపై అవగాహన.
- ఆరోగ్యానికి మార్గం పోషణ్ పక్వాడ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**
పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22 వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారం పై అవగాహన పెంపొందించడానికి, పిల్లలు, గర్భిణీ మహిళలు, తల్లుల లో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయానే చెప్పాలి, కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్,వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమయ్యే కూరగాయలు, కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు.తల్లులకు మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమే కాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు..పోషకాహార ప్రదర్శనలు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల



ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఆరోగ్య పరీక్షలు చిన్నపిల్లలకు,గర్భిణీలకు ఉచిత ఆరోగ్య తనిఖీలు, బరువు కొలవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.తల్లులకోసం అవగాహన శిబిరాలు. గర్భధారణ సమయంలో తినాల్సిన ఆహారం, పుష్కలమైన పాల ఉత్పత్తికి అవసరమైన పోషకతత్వాలు గురించి సూచనలు ఇచ్చారు.పిల్లల నాటికలు,పాటలు. చిన్నారులు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు. పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సీడీపీఓ. పద్మశ్రీ, సెక్టార్ సూపర్వైజర్, సీతా మంగమ్మ అంగన్వాడీ టీచర్లు శ్రీపతి రాజేశ్వరి,ఏర్పుల గునమ్మ,ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ గోళ్ళ భూపతి రావు, భూషణ్ రావు లకు సత్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**
భద్రాద్రి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘం భవనం నందు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మరియు భూషణ్ రావు లను ఘనంగా సన్మానించారు. ఇటీవల కాలంలో ఎల్సిఈఎఫ్ ఫౌండేషన్ ఒంగోలు వారు భద్రాద్రి అహోబిల మట్టం నందు నిర్వహించిన సా%శీ%స్కృతిక కార్యక్రమం లో గోళ్ల భూపతి రావు కు లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం మరియు భూషణ్ రావు కు సేవా భూషణ్ అవార్డ్ ప్రదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా సంఘం భవనం నందు గోళ్ల భూపతి రావు మరియు భూషణ్ రావు లను ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి మాజీ రోటరీ గవర్నర్ సన్మానించారు వీరి సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా భూషణ్ రావు అధ్యక్షుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటామని, పేదలకు సహాయం చేయటం మా బాధ్యత అని తెలియచేశారు. పర్యావరణ ప్రేమికుడు గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ అందరూ మొక్కలను నాటడం అలవాటు చేసుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమనికి వెంకన్న సెక్రటరీ, హనుమంత్ రావు ట్రెజరర్ తులసీదాస్, డాక్టర్ విజయ రావు, గోపి, మణికుమారి, రామచందర్ రావు, భాస్కర్, శేఖర్, వేంకటేశ్వర్లు యశోదా ఫౌండేషన్,మేకల లత తదితరులు హాజరైనారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి.

- భద్రాచలం ఐద్వా డిమాండ్
- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు - డి సీతా లక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా పట్టణ కమిటీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతా లక్ష్మి జిల్లా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి మాట్లాడుతు. బిజెపి ప్రభత్వం వచ్చిన తర్వత ప్రదాన మంత్రి మోడీ గ్యాస్ దరలు పెంచుతు మహిళాలా పై భారాలు మోపుతున్నారు అని అన్నారు. ఒక వైపు గ్యాస్ సబ్సిడీ ఇస్తాము అని చెప్తు అధి పూర్తి అమలుకకుండానే మరో వైపు గ్యాస్ ధారలు పెంచి మహిళను ఇబ్బంధి గురి చేస్తునారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఇలా పెంచుకుంటూ పోతే మహిళలు అందరు ఏకం అయ్యి బిజెపి ప్రభత్వం కి బుద్ధి చెప్తారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ లు మహిళా సమస్యలను మహిళల పై పడుతున్న భారాలను మహిళలా పై జరుగుతున్నా దాడులను అరికట్టె దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. గౌరవనీయులు రాష్ట్ర ముక్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వేస్తే 6 గారంటీలు ఇస్తాము అని మహిళలకు హామీ ఇచ్చి. అధికారంలోకి వచ్చాక పథకాలు మార్చిపోయారు. ప్రతి మహిళకు 2500 ఇస్తాము అని తులం బంగారం ఇస్తాము అని ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని మాయ మాటలు చెప్పి మహిళలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. అలాగే బస్ ల సంఖ్య పెంచాలిఅని ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని లేని యెడల పెద్ద యెతున పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా డిమాండ్ చెసింది. ఈ కార్యక్రమం లో జీ రాధ, ఎం సుబ్బలక్ష్మి , జి నాగలక్ష్మి , కే రమణ , కనక శ్రీ , ది నాగలక్ష్మి, సి యేచ్ హైమావతి, పి లక్ష్మి కాంత, ఎస్ కె చోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన కొట్టే అర్పిత





**సీకే న్యూస్ ఏప్రిల్ 8 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ కు చెందిన కొట్టే ప్రభాకర్ కూతురు కొట్టే అర్పిత ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశా ల లో చదువుకొని హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యను అభ్యసించి పి హెచ్ డి పట్టా పట్టపొందారు
ధర్మసాగర్ ఎస్సీ కాలనీ కి చెందిన డాక్టర్. అర్పిత కొట్టే భర్త కరుణాకర్ సంగాల, హైదరాబాదు లోని ఉస్మానియా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించి పట్టుదలతో పి, హెచ్ ,డి పట్టాను పొందారు. ప్రస్తుతం అర్పిత హైద్రాబాద్ లో సాఫ్ట్వేర్ రంగంలో విధులు నిర్వహిస్తున్నారు. "డెవలపింగ్ రోబస్ట్ డీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ ప్రిసైస్ బ్రెయిన్ ట్యూమర్ డిటెక్షన్ అండ్ క్లాసిఫికేషన్ యూసింగ్ ఎమ్మారై డేటా ", అనే అంశం పై పరిశోధన చేశారు. చిన్నపటి నుండి ఏదైన సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి చదవడం ద్వారానే నేడు డాక్టరేట్ అవ్వడం సంతోషంగా ఉందని అర్పిత చెప్పారు. పేద కుటుంబంలో పుట్టి పీ ,హెచ్, డి సాధించడంతో గ్రామస్తులు బంధువులు అర్పిత కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కళాశాల వార్షికోత్సవం, క్రీడా దినోత్సవం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ ప్రారంభ ఉపన్యాసాన్ని చేసి కళాశాల యొక్క అభివృద్ధి గురించి కళాశాలో ఈ సంవత్సరంలో జరిగినటువంటి కార్యక్రమాలను కళాశాల విద్యార్థులు సాధించినటువంటి విజయాల ను కళాశాల యొక్క వివిధ కార్యక్రమాలను తన నివేదిక రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసి నటువంటి జిల్లా యువజన మరియు క్రీడా అధికారి ఎం పద్మనాభరెడ్డి మాట్లాడుతూ%ా% కళాశాలలో వారానికి ఒక్కసారైనా కళాశాల విద్యార్థుల కొరకు ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించి కళాశాల విద్యార్థుల యొక్క భవిష్యత్తు కు ఎంతో కృషి చేస్తుందని అదేవిధంగా కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలోనూ మరియు రాష్ట్రస్థాయిలోనూ క్రీడల్లో సెలెక్ట్ అయ్యి కళాశాల యొక్క పేరును రాష్ట్రం మొత్తం కూడా తెలిసే విధంగా చేశారని, అదేవిధంగా కళాశాలకు ఈ సంవత్సరము జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష 30 వేల రూపాయల క్రీడా సామగ్రిని అందించడం జరిగిందని అదేవిధంగా విద్యార్థులు వారి యొక్క చదువుతోపాటుగా క్రీడల్లో కూడా ఆసక్తిని పెంచుకొని తమ యొక్క జీవితానికి మంచి బాటలను ఏర్పాటు చేసుకోవాలని దీనికోసం తాను కళాశాలకు మరియు విద్యార్థులకు ఎంతో సహాయ సహకారాలు ముందు ముందు అందిస్తానని తెలియజేశారు. మరొక విశిష్టత డాక్టర్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలము చదువు పైన కాకుండా చదువుతోపాటుగా క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు వ్యక్తుల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగ పడతాయని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ముందుండాలని అదేవిధంగా ఎవరైతే క్రీడల్లో మంచిగా రాణిస్తారో వారికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. మరొక విశిష్ట అతిథి డాక్టర్ వి నరసింహ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తాము చదివేటటువంటి సబ్జెక్టుతో పాటుగా ముఖ్యమైనటువంటి ఐదు సబ్జెక్టులను తప్పనిసరిగా చదవాలని అవి ఒకటి డిక్షనరీ రెండు అట్లాస్ మూడు న్యూస్ పేపర్ నాలుగు గొప్ప వ్యక్తుల చరిత్ర ఐదు వివిధ మత గ్రంథాలు ఈ ఐదు కూడా పంచేంద్రియాలు లాంటివని వీటిని చక్కగా ఉపయోగించి ప్రతిరోజు చదవడం వలన తప్పనిసరిగా విద్యార్థులు తమ జీవితంలో విజయాన్ని సాధిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మాను అధ్యాపక బృందం మరియు పూర్వ విద్యార్థులు సంగం ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ కే కొండలరావు విజయ్ ప్రసాద్ డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ శెట్టి స్వరూపారాణి పారెల్లి శ్రీనివాస్ పొట్లపువ శ్రీనివాసరావు కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి దీపిక కావ్య విమల కరిమా హారిక పర్వీన్ ధర్మారావు కరుణాకర్ కాళేశ్వరరావు బి రమేష్ రాజేష్ శివ కమలాకర్ వేణు బాల రాందాస్ రాము నాగేంద్రబాబు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున, కాంగ్రెస్ పార్టీ

ప్రతి పేదోడు సన్న బియ్యం తో కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**ఏప్రిల్ 08 (సీ కే న్యూస్) చేగుంట :**
చేగుంట మండల్ చందాయిపేట్ గ్రామంలో మంగళవారం నాడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, సంద్రుగు శ్రీకాంత్, వారు మాట్లాడుతూ
ప్రతి పేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిదని వారు చెప్పడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ గ్రామ నాయకులు పభ నగేష్ సెట్, దిలర్ మాణిక్య రెడ్డి, కసాన్ పల్లి నాగులు, నాగరాజు, దండు మహేష్, బజారి రాజు, ఎండి యూసుఫ్, దండు సత్తయ్య, కార్యకర్తలు మహిళలు లబ్దిదారులకు పాల్గొన్నారు





# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సాబీర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**కొత్తగూడెం : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు దృష్టి సారించాలని సూచించారు. యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థైపోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల




అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

**ఏప్రిల్ 08 (సీ కే న్యూస్)చేగుంట**
:ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు. జై, భీమ్ జై.సంవిధాన్ కార్యక్రమానికి నార్సింగ్ మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజా గౌడ్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమన్ని నార్సింగ్ మండలం లో త్వరలో తలపెట్టేదుకు మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగి విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తామన్నారు. నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని సూచించారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న, అభివృద్ధి విధానాలను ప్రజల కోసం ముందుండి పనిచేస్తునరు కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి నాయకుల నుంచి కాంగ్రెస్ కార్యకర్త వరకు ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి పార్టీ కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ ఆదానీల వశం చేయడానికి చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమం చరిత్రను చేరిపి వేసే విధంగా అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కేందుకు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అట్టి ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటామని తెలిపారు. దీనికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని దానికి అందరూ సహకరించాలని,వారు కోరారు.



# ముఖ్యమంత్రి పర్యటన భద్రాద్రి ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపింది.

- ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- భద్రాద్రి పట్టణ సమస్యలపై నోరు విప్పని ముఖ్యమంత్రి.
- సమస్యలపై ప్రస్తావించని అసమర్ధ ప్రజా ప్రతినిధులు.
- ప్రశ్నిస్తారనే సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులు.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**పట్టణ సమస్యలపై ప్రకటన చేస్తారని ఎదురు చూసిన పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళు చల్లారని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి అభివృద్ధి పై గత ప్రభుత్వం చూపిన వివక్షతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని, భద్రాద్రి అభివృద్ధి పై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం దుర్మార్గమని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని కొనసాగించిన ముఖ్యమంత్రి ని స్వాగతిస్తున్నామని, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ ఓ గిరిజన కుటుంబంలో భోజనం చేయడాని అభినందిస్తున్నామని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. అదే సందర్భంలో గత ముఖ్యమంత్రిలానే భద్రాచలం అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా వివక్షతను ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్ధ ప్రజాప్రతినిధులు ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. శ్రీరామనవమికి వారం రోజులు ముందుగానే సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ సమస్యలపై ఆందోళనలు, నిరాహార దీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రభుత్వం, పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం అప్రజా స్వామికమైన చర్యని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచాలాన్ని కావాలనే ప్రభుత్వాలు పట్టించుకుకోటం లేదని విమర్శించ్చారు. ఐదు పంచాయతీలను భద్రాచలం లో కలిపేందుకు ప్రకటన చేస్తారని ఎదురుచూసిన ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుందని పోలవరం ముంపు సమస్యతోపాటు ఐదు పంచాయతీల సమస్యపై ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కేంద్రం వద్దకు అఖిలపక్షంను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా న్యాయ కళాశాల తో పాటు స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి లు పాల్గొన్నారు..

## ' పోషణ పక్షం ' సమన్వయంతో నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**జిల్లాలో పోషణ పక్షం (పోషణ పక్వాడ) కార్యక్రమా న్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ లక్ష్యం ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు మరియు కౌమారదశ లో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ వారికి అందించాలని వారు వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా ఐసిడిఎస్ వారు పోషకాహార లోపం మరియు ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల వివరాలను వైద్య శాఖ అధికారులకు అందించాలని వారు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఈ పోషకాహార మేళాలో భాగంగా, వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వంటకాలు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు. ఈ మేళాలో పోషకాహార నిపుణులు పాల్గొని ప్రజలకు పోషకాహారంపై సలహాలు అందించాలన్నారు. పోషకాహార మేళాలో, వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు . ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు.

అనంతరం పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీకాంత్ కు నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం బృందం.....!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**భద్రాచలం మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళులర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహం పై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభల లో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటు తో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు నివాళులు అర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బోల్లి వెంకటరాజు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కుల గణన ఇప్పుడు జరగకుంటే ఇంకెప్పుడు కాదు

## బీసీ సోదరులారా ఏకంకండి !

**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**చరిత్రలో బీసీ కులాలకు జరిగిన ఎన్నో గాయాలు... ఒక గాయాన్ని మరిచి పోక ముందే మరో గాయం.మొన్నటి గాయాన్ని నిన్నటి గాయం,నిన్నటి గాయాన్ని నేటి గాయం మరిపిస్తుంది. గాయం జరిగినపుడు బాధపడడం మన కర్మ ఇంతేలే అని వదిలేయడం షరా మామూలే.ఇంక ఎంత కాలం ఈ రాజీ బతుకులు బతుకుదాం.ఒక్క తరం బరి గీసి నిలిస్తే మన భవిష్యత్ తరాలకు గాయాలు తప్పును కదా !దీని కోసమే బీసీ ఆజాది యుద్ధం.బీసీ ఆజాది యుద్ధం కుల జన గణన గీత వద్ద పొంచి వుంది.గీతకు ఒక వైపు ఆధిపత్య కుల దోపిడి శక్తులు మరో వైపు బీసీ శక్తులు మోహరించి వున్నాయి.బీసీ శక్తుల్ని కుల జన గణన దాటి ముందుకు వెళ్ళకుండా ఆధిపత్య కుల శక్తులు అడ్డుకుంటుకుంటున్నాయి.కనుక కుల జన గణన బీసీ ఆజాది ఉద్యమపు మూలమలుపు అవుతుంది.దేశానికి స్వాతంత్రం రాకముందు బీసీ కులాల జనాభా లెక్కలు ఉన్నాయి.దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీ కులాల లెక్కలు మాయం.అయిపోయినయి. లెక్కలు లేకుంటే అస్తిత్వం లేదు.ఆస్తిత్వం లేకుంటే హక్కులు లేవు.ఆజాది లేదు.స్వాతంత్రం లేదు.ప్రజా స్వామ్యం లేదు.గణ తంత్రం లేదు. కనుక కుల జన గణన పోరాటమే నేటి అసలైన పోరాటం.కులజన గణనను ఇండియా కూటమి డిమాండ్ చేస్తుంది.ఎన్ డి ఏ కూటమి భాగస్వామి పక్షాలు కూడా అనుకూలంగా ఉన్నాయి చివరికి ఆర్ఎస్ఎస్ కూడా పచ్చ జెండా ఊపింది.ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓ బి సి... ఇన్ని అనుకూలతలు ఉన్న ఈ సందర్భంలో కుల




జన గణన జరగకుంటే ఇంకెప్పుడు జరుగుతుంది.2021 లో జరగాల్సిన జనగణన కరోనా వల్ల ఈ సంవత్సరం జరగవచ్చని సంకేతాలు ఉన్నాయి.ఈ సంవత్సరం జనగణన జరిగితే మళ్ళీ 2035 వరకు జన గణన ఉండదు.పది సంవత్సరాలకు రాముడు ఎవడో రాకాసి ఎవడో.సచ్చేటోడెవడో... బతికిటోడు ఎవడో... ఏవైనా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లు పెంచినప్పుడు సుప్రీంకోర్టు.కొట్టేస్తుంటది.ఎంపరికల్ డాటా అడుగుతుంటది.కనుక ఎట్టి పరిస్థితుల్లో కుల జనగణన సాధించుకోవాల్సిన సమయమిది.ఇది అర్థం చేసుకోకుంటే ఎటువంటి ఉద్యమం చేయకుంటే మన భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయి.కుల గణన కోసం నేను ప్రాణమివ్వడానికి సిద్ధం.మీరు కాలమివ్వండ్రి.నా జీవితం,నా మరణం మంచి కారణం కోసమే కావాలనేది నా కోరిక.అందుకే నేను బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.గాందేయ పందాలో ఈ పోరాటం జరుగుతుంది. కనుక ఈ పోరాటంలో బీసీ ఉద్యమకారులు,బీసీ సంఘాలు,బీసీ సమాజం అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిస్తున్నాం.

బీసీ ఆజాది వందనాలతోబత్తుల సిద్దేశ్వర్

# జర్నలిస్ట్ అశోక్ ను పరమార్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుక్క అశోక్ ద్వితీయ కుమారుడు సుక్క సాయి ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ ప్రమాదాన్ని గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం అశోక్ ఇంటికి వెళ్లి వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నార్సింగ్ మండల్ కోఆర్డినేటర్ గా, జుకంటి రాజు

చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు

ఏప్రిల్ 08 (సీ కే న్యూస్)



**చేగుంట:**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు. జై, భీమ్ జై.సంవిధాన్ కార్యక్రమానికి నార్సింగ్ మండల కోఆర్డినేటర్ గా నియమించినందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజాగౌడ్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమన్ని నార్సింగ్ మండలం లో త్వరలో తలపెట్టేదుకు మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగి విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తామన్నారు. నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని సూచించారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న, అభివృద్ధి విధానాలను ప్రజల కోసం ముందుండి పనిచేస్తునరు కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి నాయకుల నుంచి కాంగ్రెస్ కార్యకర్త వరకు ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి పార్టీ కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ ఆదానీల వశం చేయడానికి చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమం చరిత్రను చేరిపి వేసే విధంగా అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కేందుకు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అట్టి ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటామని తెలిపారు. దీనికి ప్రజలు మద్దతు పలకాలని కోరారు. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని దానికి అందరూ సహకరించాలని,వారు కోరారు.

# మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకోసం లబ్ధిదారుల ఆందోళన

**ఏప్రిల్ 08 (సి కె న్యూస్ చేగుంట) :**చేగుంట మండలం, మండలం లోని చేగుంట తహసీల్దార్ కార్యాలయంలో అప్పటి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి లబ్ధిదారులకు కేటాయించగా, లబ్దిదారుల విషయంలో అవకతవకలు జరిగాయని, అనర్హులకు ఇల్లు మంజూరు చేశారు అని, మరికొందరు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. గత ప్రభుత్వం 108 ఇండ్లు నిర్మించినది. బాధితుల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చినప్పటికి వారికి ఇంకా అధికారికంగా, అటు ఆ ప్రభుత్వం ఇటు ఈ ప్రభుత్వం ఇంకా ఇవ్వడం లేదు అని. అలాగే వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో వారు అనధికారికంగా ఉంటే రెవెన్యూ సిబ్బంది మీకు పర్మిషన్ లేదంటూ వారిని బయటికి పంపించినారు. దీనితో చేసేదేమి లేక లబ్ధిదారులు అందరు తహసీల్దార్ ఆఫీస్ కి వచ్చి ఆందోళన చేపట్టారు. వారికి కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే వారికి ఇవ్వాలని లేని యెడల మాకు చావే శరణ్యమని అన్నారు. ఇప్పుడు ఇలా ఇంటికి తాళం వేసి మమ్మల్ని బయటికి పంపిస్తే మేము ఎక్కడ తల దాచుకునేది మాకు ఎలాంటి స్వంత ఇల్లు లేవు అని కావున మాకు జాబితాలో వచ్చిన పేర్ల ప్రకారం తక్షణమే మాకు ఇండ్లు ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం లో తహసీల్దార్ శ్రీకాంత్ ని అడుగగా వారి మాటల్లో లబ్ధిదారుల గురించి గతంలో లిస్టు ఓకే చేశారు కానీ దానిలో కొన్ని సమస్యలు ఉన్నాయి. అలాగే దానిని ఇప్పటివరకు గుత్తాదారు గవర్నమెంట్ కి అప్ప చెప్పకపోవడంతో. గుత్తాదారు గవర్నమెంట్ కి అప్పజెప్పిన తర్వాత గవర్నమెంట్ నిర్ణయం ప్రకారం లబ్ధిదారులను మళ్ళీ ఎంపిక చేయడం జరుగుతుంది. దాని ప్రకారం లబ్ధిదారులు అందరికీ ఇవ్వడం జరుగుతుంది. అప్పటివరకు ఎవరు కూడా అక్రమంగా అక్కడికి పోయి ఉందవద్దు అని వారు కోరారు,





## ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి



**సి కె న్యూస్ ప్రతినిధి:**పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ – ఆశ్రయం హ్యాండ్ అఫ్ హెూప్ మరియు మా రత్నమ్మ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన ఖమ్మం జిల్లా ఎన్కూర్ మండలం, కొత్తమేడేపల్లి గ్రామములో తలపెట్టిన ఉచిత వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా రావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి ని కలిసి ఆహ్వానించిన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డా. పీటర్ నాయక్ లకావత్. ఈ నేపథ్యంలో పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలను ప్రశంసిస్తూ సానుకూలంగా స్పందించిన ఎంపీ , సాధ్యమైనంత వరకు రావడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు సి.కే న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ మరియు ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ జాన్ సమూయేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు

## ఉద్దీపకం ప్రాధాన్యాన్ని వివరించాలి.

**భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్ ),ఏప్రిల్ 08,**ఇంగ్లిష్, గణితంలో కనీస సామర్థ్యాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఏ కాలనీ తండాలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఆయన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్‌కు సంబంధించి పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారనే విషయాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు.విద్యార్థులతో బోర్డుపై రాయించి ఒక్కో విద్యార్థిని లేపి ప్రగతిని పరిశీలించారు. 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న పిల్లలు ఇంగ్లిష్ చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వెనుకబడి పోతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇల్లందు గిరిజన సంక్షేమ సహాయ అధికారులు సూర్ణపాక రాధమ్మ, హెచ్ఎం బానోత్ అమర్ సింగ్, ఉపాధ్యాయులు ఎల్ విజయ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) ఏప్రిల్ 08,**సోమవారం రాత్రి అకాల వర్షం మూలాన ఇల్లందు మండలంలో మర్రిగూడెం. పోలారం, కొమరారం, పోచారం బోయతండా .మాణిక్యారం,ముత్తారపుకట్ట మసివాగు. మరియు ఇతర ప్రాంతాలలో అకాల వర్షం పెనుగాలులతో వరి మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి

ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన పంటలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేనులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు నాయని రాజు. అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి. శ్రీ రామ్ కోటయ్య అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి,జూకంటి గాంధీ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు మాట్లాడుతూ ఈ అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కలం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మరియు మొక్కజొన్న పంట ఎకరాకు 25 వేల రూపాయలు వరి పంటకు ఎకరాకు 35 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు. అజ్మీర బిచ్చ. వాంకుడోత్ శంకర్. కోరం ముత్తక్క. ఇస్లావత్ కోటేష్. బుర్ర లక్ష్మయ్య. ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా. ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజసమ్మన్న .భూక్య పాషా తనకం సత్యం. కాంపాటి యలంధర్ . కాంపాటి జగ్గులు . అజ్మీర ఈరు .ధరావత్ పాప .కుంజ కృష్ణ. ధరావత్ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆహార భద్రత పై శిక్షణ నిర్వహించాలి.

- ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి..
- ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..
- జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 08,**జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డి ఎల్ ఎ సి) కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హెూటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల శ్రేయస్సు కోసం వ్యాపారస్తులు ఆహార భద్రత యొక్క ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన మరియు గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం మరియు వాటిని నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు.

ఎఫ్ ఓ ఎస్ టి ఏ సి కి సంబంధించి, ఆహార భద్రత మరియు ధ్రువీకరణ వ్యవస్థ కింద ఆహార వ్యాపారాలకు క్రమబద్ధమైన శిక్షణ నిర్వహించాలన్నారు. ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు.

జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు.

విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల మరియు వసతి గృహ ఆవరణలో మునగ మరియు ఔషధ మొక్కలను అధికంగా నాటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో లభ్యం అయ్యే ఇప్పపువ్వు కాజు, బాదం కంటే ఎక్కువ పోషక విలువలు ఉన్నాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మరియు గర్భిణీలకు మంచి పోషక ఆహారం అందించాలని అన్నారు.

వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ యొక్క ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ మరియు మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించిన వారికి జరిమానా మరియు వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్)ఏప్రిల్ 08,**టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా నేడు లచ్చగూడెం గ్రామం నందు సన్న బియ్యం లబ్దిదారి అయినటువంటి గుమ్మడి సురేష్ – శశికల ఇంట్లో భోజనం చేసి వారితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అందుతున్నాయా అని వారితో ముచ్చటించి అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ మొదలవుతుందని వారికి తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబికులు హర్షం వ్యక్తం చేసారు. అనంతరం మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం ఒక్కటే కాకుండ ప్రభుత్వం అందించే పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్ , భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఉమా తహాశీల్దార్ నాగ భవాని , డి ఎస్ పి చంద్ర భాను ,ఎంపీడీఓ రవీందర్ , ఎంపిఓ గణేష్ గాంధీ, సి ఐ తాటిపాముల సురేష్ , ఎస్ ఐ లు పోగుల సురేష్, శ్రీకాంత్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్,నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం,బండ్ల రజినీ – శ్రీనివాస్, శశికల,సరిత, రజియా, శంకర్,ముచ్చా సుధాకర్ బానోత్ రవి,భద్రు, సర్దార్,లక్కినేని శ్యామ్,ధర్మయ్య, తులసి రాం, మంగీలాల్,హనుమంతు,బన్సీ, కోటి జింకల రాజు, రాందాస్ ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్,సామినేని సాయి,శివాజీ, జాల గణేష్,వినయ్,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్)ఏప్రిల్ 08,**టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకు మంగళవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య , భద్రాద్రి జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్ , భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని ఎలాంటి లోటుపాటులు లేకుండా నిజమైన పేదవాళ్ళని గుర్తించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించి వారికీ ఈ పథకాన్ని అందజేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఉమా తహాశీల్దార్ నాగ భవాని , డి ఎస్ పి చంద్ర భాను ,ఎంపీడీఓ రవీందర్ , ఎంపిఓ గణేష్ గాంధీ, సి ఐ తాటిపాముల సురేష్ , ఎస్ ఐ లు పోగుల సురేష్, శ్రీకాంత్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్,నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం,బండ్ల రజినీ శ్రీనివాస్, శశికల,సరిత, రజియా, శంకర్,ముచ్చా సుధాకర్ బానోత్ రవి,భద్రు, సర్దార్,లక్కినేని శ్యామ్,ధర్మయ్య, తులసి రాం, మంగీలాల్,హనుమంతు,బన్సీ, కోటి జింకల రాజు, రాందాస్ ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్,సామినేని సాయి,శివాజీ, జాల గణేష్,వినయ్,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు




## భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**హైకోర్టు తీర్పు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) ఏప్రిల్ 08,**హైకోర్టు తీర్పు అమలు చేసి టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఓసీ–2 ఫిట్–2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం లచ్చగూడెంలో జిల్లా కలెక్టర్ ను కలిసి నిర్వాసితుల సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని తెలిపారు.సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గిరిజన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారని వివరించారు. హైకోర్టు తీర్పు ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నాయకులు దొడ్డ సంపత్ కుమార్, దొడ్డ కోటేశ్వరరావు, చీమల క్రిష్ణ, దొడ్డ లక్ష్మయ్య, దనసరి భారతమ్మ, కొర్స లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ క్రష్ ఒక్క ఫ్లాపే అనుకుంటే మాత్రం..!



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు బాలీవుడ్ లో సికందర్ రూపంలో గట్టి షాక్ తగిలింది. సౌత్ లో స్టార్ రేంజ్ క్రేజ్ తెచ్చుకుని చిన్నగా బాలీవుడ్ వెళ్లిన ఈ ముద్దుగుమ్మ అక్కడ ఫస్ట్ రెండు సినిమాలు పెద్దగా బజ్ తెచ్చుకోలేదు. ఐతే నెక్స్ట్ యానిమల్ తో సెన్సేషనల్ హిట్ అందుకుంది. ఆ తర్వాత వచ్చిన పుష్ప 2 సినిమా మరోసారి పాన్ ఇండియా హిట్ అందుకుంది. యానిమల్, పుష్ప 2 సినిమాల హిట్ తో రష్మిక రేంజ్ మారిపోయింది.


ఇక ఛావా సినిమాతో కూడా బాక్సాఫీస్ షేక్ చేసింది రష్మిక. సినిమా కథ కథనాలే కాదు రష్మిక లక్ కూడా ఆ సినిమాకు కలిసి వచ్చిందని అందరు అనుకున్నారు. ఐతే వరుస సినిమాలు వాటితో సూపర్ హిట్లు కొడుతూ వచ్చిన రష్మిక సికందర్ తో ఫస్ట్ షాక్ తిన్నది. సల్మాన్ ఖాన్ హీరోగా సౌత్ స్టార్ డైరెక్టర్ మురుగదాస్ డైరెక్షన్ లో తెరకెక్కిన సికందర్ బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యింది. ఈ సినిమాకు రష్మిక లక్ కలిసి వస్తుందని అనుకోగా అది కాస్త మిస్ ఫైర్ అయ్యింది. సికందర్ సినిమాకు ముందు నుంచి పెద్దగా బజ్ రాలేదు. సౌత్ లో ఒకప్పుడు స్టార్ డైరెక్టర్ అయిన మురుగదాస్ ఈమధ్య అసలేమాత్రం ఫాం లో లేదు. ఐతే సల్మాన్ తో మురుగదాస్ మొదటి కొలాబరేషన్ కదా అని ఫ్యాన్స్ కాస్తో కూస్తో అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా ఆ ఎక్స్ పెక్టేషన్స్ రీచ్ కాలేదు. రష్మిక మందన్న ఉన్నా కూడా సినిమా సక్సెస్ అవ్వలేదంటూ నేషనల్ మీడియా హంగామా మొదలు పెట్టింది. కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లో రష్మికకు ఈ ఫెయిల్యూర్ రిజల్ట్ ఒక బ్రేక్ లా అనిపించిందని చెప్పొచ్చు. ఒక్క ఫ్లాపే కదా అని తేలికగా తీసుకునే ఛాన్స్ లేదు. ఎందుకంటే అమ్మడి నెక్స్ట్ సినిమాల మీద ఈ ఎఫెక్ట్ ఉంటుంది. అంతేకాదు ఒక ఫ్లాప్ పడితే మళ్లీ సినిమా సూపర్ హిట్ పడే దాకా టెన్షన్ కొనసాగుతుంది.

ప్రస్తుతం రష్మిక ధనుష్ తో కుబేర సినిమా చేస్తుంది. మరోపక్క ఆమె లీడ్ రోల్ లో గర్ల్ ఫ్రెండ్ అంటూ ఒక ఫిమేల్ సెంట్రిక్ సినిమా వస్తుంది. ఈ రెండు సినిమాలు సక్సెస్ అయితేనే రష్మిక మీద సికందర్ ఎఫెక్ట్ పడలేదన్నట్టు ప్రూవ్ అవుతుంది. ఐతే వీటిలో ఏది తేడా కొట్టినా కూడా రష్మిక కెరీర్ రిస్క్ లో పడినట్టే అవుతుంది. ఇక బాలీవుడ్ లో కూడా నెక్స్ట్ సినిమా విషయంలో రష్మిక ఆచి తూచి అడుగులేస్తుందని చెప్పొచ్చు. సో రష్మిక కూడా కెరీర్ ఎంత పీక్స్ లో ఉన్నా ఒక్క ఫ్లాప్ వల్ల మొత్తం తలకిందులు అయ్యే ఛాన్స్ ఉందన్న విషయాన్ని తెలుసుకుందని చెప్పొచ్చు.

## అనసూయ భరద్వాజ్ పూల చీర లుక్ తప్పక చూడాలి



## అద్భుతమైన లుక్స్



## జైలర్ -2! లో బాలయ్య వర్సెస్ సూర్య!





సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో - జైలర్ -2- పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం చెన్నైలో షూటింగ్ జరుగుతోంది. అయితే ఇందులో ఎంత మంది స్టార్ హీరోలు నటిస్తున్నారు? అన్న దానిపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు.తొలి భాగంలో మోహన్ లాల్, శివరాజ్ కుమార్ లాంటి స్టార్లు గెస్ట్ అప్పియిన్స్ తో అదొరగొట్టడంతో? - జైలర్ 2- లో అంతకు మించే ఉంటుంది తప్ప తగ్గదు అనే ప్రచారం తొలి నుంచి జరుగుతూనే ఉంది. టాలీవుడ్ నుంచి నటసింహా బాలకృష్ణ పవర్ ఫుల్ పాత్రలో రంగంలోకి దిగుతున్నారని ఇప్పటికే ప్రచారంలో ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్ కి ఏ మాత్రం తగ్గకుండా తెరపై కనిపించినంత సేపు విధ్వంసంలాగే పాత్ర నడుస్తుందని ప్రచారం జరిగింది. కంటున్యూటీగా మోహన్ లాల్, శివన్న పాత్రలు యధావిధిగా ఉంటాయని వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో సంచలన నటుడి పేరు తెరపైకి వస్తోంది. కోలీవుడ్ విలక్షణ నటుడు సూర్య కూడా ఇందులో ఓ కీలకపాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. నెల్సన్ సూర్యతో చర్చలు జరుపుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. దీనికి సంబంధించి త్వరలోనే నిర్మాణ సంస్థ నుంచి అధికారిక సమాచారం వెలువడుతుందని వినిపిస్తుంది. నిజంగా సూర్య కూడా ఎంటర్ అయితే ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. బాలయ్య ను పాజిటివ్ రోల్ లో లాంచ్ చేసి సూర్య కు పవర్ ఫుల్ నెగిటివ్ రోల్ అప్పగించి..వాళ్లిద్దరి మధ్యా మాటల యుద్ధం...భారీ యాక్షన్ సీన్ ప్లాన్ చేస్తే మామూలుగా ఉండదు. సూపర్ స్టార్ ఇమేజ్ సైతం కొట్టుకుపోయే పెర్ఫార్మెన్స్ తో అదర గొడతారు. ఆ సీన్స్ కు సూపర్ స్టార్ ఇమేజ్ టచ్ అప్ ఇస్తే నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. బాలయ్య కు కోలీవుడ్ లో కూడా మాస్ ఫీల్ దక్కుతుంది. మరి నెల్సన్ ఎలాంటి వ్యూహంతో ఉన్నాడో చూడాలి.